839) లలిత

ప॥ అన్నిటా జాణడు అలమేలుమంగపతి। పన్ని నీకు మేలువాడై పరగివున్నాడు॥

చ॥ పట్టినదే పంతమా పతితోడ నీకిప్పుడు। యిట్టె నిన్ను వేడుకోగా నియ్యకోరాదా।
వొట్టి యప్పటినుండి నీవొడి వట్టుకొన్నవాడు। గట్టువాయ తనమేల కరగవే మనసు॥

చ॥ చలములే సాదింతురా సారెసారెనాతనితో। బలిమి బిలువగాను పలుకరాదా।
కలపుకోలు సేసుక కాగిలించుకున్నవాడు।పెలుచుదనములేల పెనగవే రతిని॥

చ॥ చేరి ఇట్టె బిగుతురా శ్రీవేంకటేశ్వరునితో।మేరతో నిన్నేలగాను మెచ్చగరాదా।
యీరీతి నిన్ను పెండ్లాడె యెడయెక వున్నవాడు। వీరిడితనములేల వెలయవే మరిగి॥